# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## సంగ్రహం

73వ రాజ్యాంగ సవరణ చట్టము సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించిన అధికారాలు, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయింపు – ఉత్తర్వులు జారీ

---

**సాంఘీక సంక్షేమ శాఖ ( ఎస్. డబ్ల్యు)**

**జి.ఓ.ఎమ్.ఎస్ నెం.138** **తేది: 24.12.07**.

1.జి.ఓ.ఎమ్.ఎస్.నెం.25, సాంఘీక సంక్షేమ శాఖ ( ఓ.పి. ఎ1), తేది:31.3.1999

2.జి.ఓ.ఎమ్.ఎస్.నెం.115, సాంఘీక సంక్షేమ శాఖ ( బియుడి), తేది:09.12.1999

3. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.130, సాంఘీక సంక్షేమ శాఖ ( ఎడ్యుకేషన్), తేది:09.11.1998

4. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.83, సాంఘీక సంక్షేమ శాఖ ( ఎడ్యుకేషన్ 1), తేది:11.09.2000

5.గవర్నమెంటు మెమో.నెం.6817/ఎస్.డబ్ల్యు సమన్వయం,1/05, సాంఘీక సంక్షేమ శాఖ ( ఎస్.డబ్ల్యు), తేది: 31.03.1999

6. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.55, సాంఘీక సంక్షేమ శాఖ, తేది:19.7.2007

**ఉత్తర్వు:**

గ్రామీణ ప్రాంతాలలో వుండే లక్షలాది ప్రజల అవసరాలను తీర్చడానికి దోహదం చేసే విధంగా పంచాయితీరాజ్ సంస్థలను పునరుజ్జీవన, బలోపేతం చేయుటకు 73వ రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తుంది. ఈ లక్ష్యసిద్ధికై 73వ రాజ్యాంగ సవరణ చట్టం అధికారాలను, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించే వీలు కల్గిస్తుంది. దీని ద్వారా ఇవి స్వయం పరిపాలక స్థానిక సంస్థలుగా ఈ క్రింది విషయాలలో పని చేయగలుగుతాయి.

ఎ) సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధిల కొరకు ప్రణాళికల రచన

బి) 11వ షెడ్యూలులో పొందు పరచిన అంశాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కొరకు ఉద్దేశించిన పథకాల అమలు

2) రాజ్యాంగంలోని స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ 1994 చట్టం చేయబడింది (1994 సం॥లోని 13వ చట్టం). పంచాయితీరాజ్ సంస్థలకు అధికారులను బదిలీ చేసే బ్లూ ప్రింట్ ప్రణాళిక చేయుటకై భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ 7 రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడియారిటి సూత్రం క్రింద

పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించవలసిన 10 ప్రధాన శాఖలకు సంబంధించిన అంశాలను ఆయా సంస్థలు నిర్వహించు విధుల ఆధారంగా గుర్తించింది.

3) సంబంధితశాఖల ప్రస్తుత వ్యవస్థ పని తీరును సమీక్షించుటకు మరియు యాక్టివిటీమ్యాపింగ్ ఆధారంగా పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయవలసిన అధికారాలు, విధులు,బాధ్యతలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయుటకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీవారి సిఫార్సులను పరిశీలించుటకై మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటుచేసింది. ఈ మంత్రివర్గ ఉపసంఘం టాస్క్‌ఫోర్సు కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించినది.

**<u>బదిలీచేయవలసిన అంశాలు:</u>**

4) టాస్క్ ఫోర్స్ సిఫార్సులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన ఈ క్రింది అంశాలకు సంబంధిన బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీచేయడమైనది.

ఎ) వసతి గృహములందు విద్యార్థుల ప్రవేశములను సమీక్షించి, పర్యవేక్షించుట

బి) పాఠశాల యూనిఫాంలు, పుస్తకములు మరియు ఇతర సామాగ్రి సరఫరా మరియు పంపిణీలను సమీక్షించుట, పర్యవేక్షించుట.

సి) కమ్యూనిటి భవనములు మరియు అంబేద్కర్ విగ్రహాల నిర్మాణము.

డి) పౌరహక్కుల రక్షణ మరియు అత్యాచార నివారణ చట్టాల గురించి అవగాహన కల్పించుట

ఇ) కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు

యఫ్) వెట్టిచాకిరీ మరియు బాలకార్మిక నిర్మూలనపై అవగాహన కల్పించుట

5) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీచేయబడిన పై అన్ని కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన వార్షిక ప్రణాళిక తయారు బాధ్యతను ఆయా స్థాయిలలో గల పంచాయితీ రాజ్ సంస్థలు చేపట్టవలయును. విభిన్న పంచాయితీరాజ్ సంస్థల మధ్య వీటి పంపిణీ అనుబంధంలో చూపబడింది.(నిధులతో సహా)

**<u>నిధుల విడుదల:</u>**

6) ఆర్థికశాఖ వారు సంబంధిత శాఖాధిపతుల పేరుతో బడ్జెట్ జారీచేయు ఉత్తర్వులను పంపుతారు. పంచాయితీరాజ్ సంస్థల కార్యకలాపాలకు అవసరమైన నిధులలో రాష్ట్ర ప్రభుత్వ వాటాను సంబంధిత

పంచాయితీరాజ్ సంస్థల పి.డి అకౌంట్స్‌కు సర్దుబాటు చేస్తారు. (జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీ) కేంద్ర ప్రభుత్వ వాటాను సంబంధిత జిల్లాస్థాయి పంచాయితీరాజ్ సంస్థల సేవింగ్స్ అకౌంట్‌లోనికి సర్దుబాటు చేయడం జరుగుతుంది. ఈ నిధులను సాంఘిక సంక్షేమశాఖ కమిషనరువారి పర్యవేక్షణలో ఖర్చు చేయడం జరుగుతుంది.

**<u>అకౌంటింగ్ మరియు ఆడిటింగ్:</u>**

7) బదిలీ చేయబడిన నిధుల వినియోగం,జవాబుదారీతనం, ఆడిటింగ్, రికన్సిలియేషన్‌ను చేయించుట పంచాయితీరాజ్ సంస్థల బాధ్యత.

నిధుల వినియోగానికి సంబంధించిన వినియోగపత్రమును ఈ శాఖకు పంచాయితీరాజ్ సంస్థలు పంపాలి. బదిలీ చేయబడిన అంశాలకు సంబంధించిన నిధుల అకౌంట్‌ల నిర్వహణ, వగైరా అన్నీ కూడా ఈ క్రింద తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం తయారుచేసుకోవాలి. ( G.O.Ms.No172 PR&RD (Accounts.1) Dept, dt: 16.05.05 A.P Academy of Rural Development)

**<u>సామర్థ్యం పెంపుదల:</u>**

8) పంచాయితీరాజ్ సంస్థలు నిర్వహించవలసిన ఈ రకమైన అకౌంట్‌ల నిర్వహణ & ఆడిటింగ్ రీకన్సీలియేషన్ మొదలైన అన్ని అంశాలకు సంబంధించిన సామర్థ్య పెంపుదల బాధ్యతను ఎపి.అకాడమి ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అపార్డు) చేపడుతుంది.

9) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయబడిన కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన శిక్షణ సామాగ్రి తయారు చేయుటను సాంఘీక సంక్షేమ కమీషనర్ వారు ఏర్పాటు చేసి అపార్డ్ కమీషనర్ వారి సమన్వయంతో పంచాయితీరాజ్ సంస్థలను ఆయా రంగాలలో బలోపేతము చేయుటకు చర్యలు చేపడతారు.

10) ఉద్యోగులను పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయుటకు వీలులేదు.

**<u>సాధారణ సూచనలు:</u>**

11) **సాంఘీక** సంక్షేమ శాఖ కార్యకలాపాలను సమీక్షించుటకు, తనిఖీచేయుటకు పర్యవేక్షించుటకు పంచాయితీరాజ్ సంస్థలకు అధికారము ఇవ్వడమైనది. సదరు సంస్థలు ఏదేని సంస్థను తనిఖీ చేసి తగు సూచనలిచ్చినచో వాటిపై ఆ శాఖాధికారులు తగు చర్యలు తీసుకొని వారు తీసుకున్న చర్యల నివేదికను సంబందితులకు పంపాలి.

12) లబ్ధిదారులకు, సర్వీస్ శాఖలకు మధ్య మెరుగైన సమన్వయం సంబంధాలను పెంపొందించుటకు సేవల సమర్థంగా అందుబాటులో ఉంచుటకు కీలకమైన లోటుపాట్లను భర్తీ చేయుటకు పంచాయితీరాజ్ సంస్థలు కృషి చేయాలి.

13) అమలులో ఉన్న అన్ని సూచనలను, ఉత్తర్వులను తెలుగులో తర్జుమా చేసి ఎన్నికైన ప్రతినిధులకు పంపిణీ చేయాలి.

14) ఇందుపై అవసరమైన తగు చర్యలు తీసుకొనవలసినదిగా సాంఘీక సంక్షేమ కమీషనర్ వారిని కోరడమైనది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారి ఉత్తర్వు ప్రకారం)

**ఎ.పి.వి.ఎన్. శర్మ**
**(ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి)**

- కమీషనర్, సాంఘీక సంక్షేమం, హైదరాబాద్
- సంబంధిత అధకారులకు